పత్రికాప్రకటన కాకినాడ, 26.10.2018.

చేనేతకార్మికులు తయారు చేసిన వస్త్రాలను దళారీల ప్రమేయంలేకుండా నేరుగా ఉత్పత్తి ధరకే అమ్మకాలు చేయడానికి ఈ వస్త్ర చేనేత కళాప్రదర్శన వేదికని దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలక్టరు డా. ఎ.మల్లిఖార్జున తెలిపారు. శుక్రవారం నాడు కాకినాడ ఎస్.ఆర్.ఎమ్.టి పంక్షన్ హాలులో చేనేత శాఖ ఏర్పాటు చేసిన జాతీయ చేనేత వస్త్ర కళాప్రదర్శన 2018ను జాయింట్ కలక్టరు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు మల్లిఖార్జున మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పించుట జరుగుతుందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో తయారు అయిన చేనేత వస్త్రాలను జాతీయ వస్త్రకళా ప్రదర్శన ద్వారా ఒకే వేదిక మీద వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే విక్రయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చేనేత రంగంలో మగ్గాలపై అభివృద్ధి చేసిన అధునాతన డిజైన్లు మరియు రకములను వినియోగదారులకు అందుబాటులోనికి తీసుకువస్తుందని జెసి చెప్పారు. చేనేత వస్త్రాలు వాటిలో ఇమిడి ఉన్న అద్భుతమైన నాణ్యత రూపములతో తయారు చేసిన వస్త్రాలు చేనేత కళాకారుల యొక్క గొప్ప పనితనానికి నిదర్శనమని జెసి మల్లిఖార్జున తెలిపారు. ఈ ప్రదర్శనలో ధర్మవరం, వెంకటగిరి, బందరుపేటు, అంగర, పులగుర్త, మాధవరం, పోచంపల్లి, గద్వాల్, బెంగాల్, చందేరి, కంచిపట్టు, ఉప్పాడ జాంధాని, తదితర అన్ని రకాల చీరలు డ్రస్ మెటీరియల్స్, దుప్పట్లు, బెడ్ షీట్స్, అన్ని రకాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సంకర పావని తిరుమలకుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసి కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాతీయ చేనేత ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ చేనేత వస్త్రకళా ప్రదర్శన ఈ నెల 26వ తేదీ నుండి నవంబరు 11వ తేదీ వరకు 17రోజులపాటు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. గత సం.ఈ వస్త్ర కళా సందర్శన ద్వారా నాలుగు కోట్ల వ్యాపారం చేసిందని, 85స్టాల్సు పెట్టి వివిధ రకాల చీరలు, డోర్ మేట్స్, దుప్పట్లు, బెడ్‌షీట్స్ అమ్మకాలు చేసారన్నారు. ఈ సం. ఇంకా ఎక్కువ వ్యాపారం జరగాలని, తద్వారా చేనేత కార్మికులకు అభివృద్ధి సాధించాలన్నారు. చేనేత శాఖ జాయింట్ డైరెక్టరు విజయవాడ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో 100మంది చేనేత సంఘాలు ఉత్పత్తిదారులు పాల్గొంటున్నారని 59మంది ఆంధ్రప్రదేశ్ నుండి 7గురు పశ్చిమ బెంగాల్, 7గురు తమిళనాడు, 10మంది తెలంగాణా నుండి, ఉత్తరప్రదేశ్ నుండి ఇద్దరు, మద్యప్రదేశ్ నుండి ముగ్గురు పాల్గొంటారన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి నవంబరు 9వ తేదీ వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఈ ప్రదర్శన ప్రాంతంలో సాయంత్రం 6గంటల నుండి ప్రారంభిస్తారన్నారు. ఈనెల 28వ తేదీన ఆదివారం నాడు చేనేత వస్త్రాలంకరణతో ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించబడునని అందరూ ఆహ్వానితులేనని ఆయన తెలిపారు. వివిధ రాష్ట్రాల చేనేత పట్టు వస్త్రాలతో పాటు కాశ్మీర్, రాజస్థాన్, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాలలో పేరు పొందిన చేనేత కళారూపాలు సందర్శకులను మంత్రిముగ్దులను చేస్తాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేనేత శాఖ సహాయ సంచాలకులు పి.సత్యానారాయణరావు, డెవలప్‌మెంట్ అధికారులు ఆనంద్ కుమార్, సూరిబాబు, నాయుడు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ)